# నినాదం
నిఖార్సైన జర్నలిజం

సోమవారం 21 అక్టోబర్ 2024 తెలంగాణ ప్రాంతీయం




## పచ్చని గిరులు.. వెండి మబ్బులు

నీలి ఆకాశంలోని వెండి మబ్బులు పచ్చందాలు పరచుకున్న గిరులను తాకుతూ వెళ్తున్న ఈ దృశ్యాలను ఆళ్లపల్లి మండల కేంద్రంలోని మర్కోడు గ్రామ పరిధిలో గల జిన్నెలగూడెం గ్రామం ఎదుట మామిడి తోట దగ్గర నినాదం కెమెరా కంటికి ఆదివారం చిక్కింది.

– అంబోజు ప్రవీణ్, నినాదం న్యూస్ ఆళ్లపల్లి, భద్రాద్రి కొత్తగూడెం.

## గడీల కోట ట్రెక్కింగ్ స్పాట్‌గా ఎన్నడో ?

**- ఐదేండ్లు దాటినా అడుగు ముందుకు పడలే - ప్రతిపాదనలకే పరిమితం**

**మంగపేట, అక్టోబర్ 20 ( నినాదం న్యూస్) :** ములుగు జిల్లా మంగపేట మండలం రమణక్కపేట సమీపంలోని గడీల గుట్ట ప్రాంతాన్ని ట్రెక్కింగ్ స్పాట్ గా చేయాలని ఐదున్నర ఏండ్ల క్రితం ప్రతిపాదన చేసినా ఆచరణలో మాత్రం నేటికీ ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. దీంతో గడీల కోటను ట్రెక్కింగ్ స్పాట్‌గా మార్చడం అన్నది కేవలం ప్రతిపాదనగానే మిగిలింది. 2019 మే 31న తెలంగాణ టూరిజం డీఈ రామకృష్ణ, ఎకో టూరిజం జిల్లా కో ఆర్డినేటర్ కళ్యాణపు సుమన్ ఆధ్వర్యంలో అప్పటి టూరిజం ఏఈ రుష్విత్, ఏకో క్లబ్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి ఎండి. సాజిద్, ఏకో క్లబ్ ప్రభుత్వ ఉపాధ్యాయుడు శ్రీనివాస్, వన ప్రేమికుడు భూపాలపల్లి జిల్లా అవార్డు గ్రహీత సయ్యద్ రహీం పాషా తదితర టూరిజం శాఖ ఆఫీసర్లు, ఎకో క్లబ్ వాలంటరీలు, స్థానిక ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, బేస్ క్యాంపు సిబ్బందితో కలిసి రమణక్కపేటలోని గడీల గుట్టపై టూరిజం ఆఫీసర్లు ట్రెక్కింగ్ నిర్వహించారు. గడీల గుట్టపై ఉన్న పురాతన రాతి గోడను, ఆదిమానవుల సమాధులను పరిశీలించారు. గడీల గుట్ట వద్ద ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టవచ్చు అనే విషయాలను పరిశీలించారు.





రమణక్కపేటలోని గడీల గుట్ట సమీపంలోని ఎర్రమ్మ గుట్ట దగ్గర పార్కింగ్ కోసం, గడీల గుట్ట పైకి వెళ్ళే పర్యాటకులు దారి తప్పకుండా ఉండేందుకు దారిలో అక్కడక్కడా మార్గ సూచికలు, ఎంట్రన్స్ దగ్గర ఆర్చీ తదితర అంశాల కోసం పరిశీలన చేశారు. ప్రకృతి ప్రేమికులు,పర్యాటకులు వచ్చేటువంటి క్రమంలో పర్యాటకులకు సౌకర్యార్థం తగిన వసతులు, ట్రెక్కింగ్ రూట్, వాచింగ్ టవర్ వంటి విషయాలపై జిల్లా ఆఫీసర్ల సలహాలు, సూచనలు సేకరించి టూరిజం శాఖ రాష్ట్ర ఎండీకి నివేదిక ఇస్తామని గడీల గుట్ట పరిశీలనకు వచ్చిన సమయంలో తెలంగాణ టూరిజం డీఈ రామకృష్ణ, ఎకో టూరిజం జిల్లా కో ఆర్డినేటర్ కళ్యాణపు సుమన్ తెలిపారు. అయితే టూరిజం శాఖ ఆఫీసర్లు, ఏకో క్లబ్ వాలంటరీలం గడీల గుట్టను సందర్శించి గడీల గుట్టను ట్రెక్కింగ్ స్పాట్ గా మార్చడం కోసం ప్రతిపాదనలు పంపిస్తామని చెప్పి ఐదున్నర ఏండ్లు అవుతున్నా ఇప్పటి వరకు కార్యాచరణ అమలు కాలేదు. దీంతో గడీల గుట్టను ట్రెక్కింగ్ స్పాట్ గా ఏర్పాటు చేస్తామన్న విషయం ప్రతిపాదనలేకే పరిమితమయింది. ఇప్పటికైనా గడీల గుట్టను ట్రెక్కింగ్ స్పాట్ గా మార్చాలని స్థానికులు, ప్రకృతి ప్రేమికులు, పర్యాటకులు కోరుతున్నారు.

**ట్రెక్కింగ్ స్పాట్ ఏర్పాటులో జాప్యం తగదు (చెట్టుపల్లి స్నేహకుమార్ - స్థానికుడు)**

రమణక్కపేటలోని గడీల గుట్టను ట్రెక్కింగ్ స్పాట్‌గా మార్చడం కోసం టూరిజం శాఖ ప్రదిపాదనలు చేసి ఐదున్నర ఏండ్లు కావస్తుంది. గడీల గుట్టను ట్రెక్కింగ్ స్పాట్ గా మార్చడంలో టూరిజం శాఖ జాప్యం చేయవద్దు. గడీల గుట్టను ట్రెక్కింగ్ స్పాట్‌గా మార్చితే గడీల గుట్టను సందర్శించడానికి వచ్చే టూరిస్టుల వలన టూరిజం శాఖకు, పార్కింగ్, టోల్ గేట్ ద్వారా ప్రభుత్వానికి కూడా ఆదాయం వచ్చే అవకాశం ఉంది. ప్రభుత్వానికి ఆదాయం రావడమే కాకుండా హెూటల్స్, కూల్ డ్రింక్స్, పాన్ షాపు తదితర వ్యాపార కార్యకలాపాల ద్వారా స్థానికులకు ఉపాధి, ఆదాయం కలుగుతుంది. ఇప్పటికైనా టూరిజం శాఖ, అటవీ శాఖ ఆఫీసర్లు స్పందించి రమణక్కపేటలోని గడీల గుట్టను ట్రెక్కింగ్ స్పాట్‌గా మార్చడం కోసం చేసిన ప్రతిపాదనలను కార్యరూపంలోకి తేవాలి. గడీల గుట్టను టూరిజం స్పాట్‌గా మార్చాలి.

## రైతులను మభ్యపెడుతూ కాంగ్రెస్ పాలన : బిఆర్ఎస్



**కోదాడ (అనంతగిరి), అక్టోబర్ 20 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మభ్యపెడుతూ పాలన కొనసాగిస్తోందని రైతు నట్టేట ముసుగుతున్న ప్రభుత్వం వట్టించుకోకపోవడం సిగ్గుచేటని ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు అనంతగిరి మండల కేంద్రంలో ఆదివారం ఆ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షులు నల్లా భూపాల్ రెడ్డి మాట్లాడుతూ.... తక్షణమే రైతుబంధు అమలు చేయాలని డిమాండ్ చేశారు. వానాకాలం పంట కోతకు వచ్చిన రైతుబంధు వేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. సంవత్సరానికి 15 వేల రూపాయల రైతుబంధు ఇస్తానని అబద్ధపు ప్రచారంతో గద్దెనెక్కి రైతులను మోసం చేశారని పేర్కొన్నారు. అంతగిరి మండల వ్యాప్తంగా వరద ప్రభావిత గ్రామాలకు ఇప్పటివరకు అర్హులైన వారికి నష్టపరిహారం అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఈ సందర్భంగా ఆయన విమర్శించారు. ప్రదాన కార్యదర్శి గుగులోతు శ్రీనివాస్,సమన్వయ కమిటీ సభ్యులు పందిరి వీరయ్య,ఐతనబోయిన వెంకటేశ్వర్లు, భానోత్ ప్రసాద్,ఎస్టీ సెల్ అధ్యక్షులు భూక్యా బోసు, ప్రచారకార్యదర్శి సైదా,బెల్లంకొండ ఏడుకొండలు, రాజమోహన్ రెడ్డి,లచ్చిరెడ్డి,గోవర్ధన్ రెడ్డి, మన్నే, పాపిరెడ్డి, సుంకర బిక్షం,రవి,హసన్,చార్లేష్, నాగేశ్వరావు, కమాల్, యాకుబ్ పాషా, రామారావు, సైదులు, తులసిరామ్, అవినాష్, కస్సు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో అట్ల తద్దెల వేడుకలు

**ఉపవాసం, వాయనాలు, ఆటపాటలు - ఉయ్యాల ఊగుతూ సందడి**

**కారేపల్లి, అక్టోబర్ 20 నినాదం న్యూస్**

మహిళలు జరుపుకునే అతి ముఖ్యమైన పండుగలలో అట్లతద్ది ఒకటి. ఈరోజు ఆడపడుచులు అందరూ అట్లు ఒకరికొకరు వాయనంగా ఇచ్చి పుచ్చుకుంటారు.

అట్లతద్ది పండుగ అనగానే అందరికీ గుర్తుకు వచ్చేది అట్లు. పండుగ సందర్భంగా అట్లు పోసుకుని పేరంటాళు (ఇరుగుపొరుగు) ఒక చోటకు చేరి వాటిని ఒకరికొకరు వాయనంగా ఇచ్చిపుచ్చుకుంటారు. వాయనం ఇచ్చే సందర్భంలో ఇచ్చెనమ్మ వాయనం... పుచ్చుకుంటున్నమ వాయనం... అంటూ 11 అట్లు వడిలో పెడతారు.

**గ్రామీణ ప్రాంతాల్లో అట్లతద్ది సందడి**

గ్రామీణ ప్రాంతాల్లో అట్లతద్ది వేడుకలు చాలా ఉత్సాహంగా సందడిగా నిర్వహిస్తారు. ఇళ్ల దగ్గర ఉన్న చెట్లకు పెద్ద పెద్ద ఉయ్యాలలు కట్టి సంతోషంగా ఊగుతారు. "అట్లతద్ది ఆరట్లు ముద్దపప్పు మూడట్లో" అంటూ తెలుగింటి ఆడపడుచులు ఎంతో సంతోషంగా జరుపుకునే పండుగ అట్లతద్ది. ఆశ్వయుజ బహుళ తదియ నాడు అట్లతద్ది జరుపు కుంటారు. స్త్రీలు జరుపుకునే అతి ముఖ్యమైన పండుగల్లో ఇదీ ఒకటి. ఈ పండుగని గోరింటాకు పండుగ, ఉయ్యాల పండుగ అని కూడా పిలుస్తారు. దక్షిణాది వాళ్ళు అట్లతద్ది జరుపుకుంటే ఉత్తర భారతీయులు కర్వా చౌత్ వేడుక చేసుకుంటారు. పెళ్లి కాని యువతులు తమకు మంచి జీవిత భాగస్వామి రావాలని ఈ వ్రతం ఆచరిస్తారు. పెళ్లయిన స్త్రీలు తమ భర్త దీర్ఘాయుష్షుతో ఉండాలని కోరుకుంటూ ఈ నోము జరుపుకుంటారు. పొద్దున్నే లేచి ఆడవాళ్లు ఇంటిని శుభ్రం చేసుకుని స్నానం ఆచరించి పూజ చేసుకుంటారు. అమ్మవారికి అట్లు నైవేద్యంగా సమర్పిస్తారు. ఈరోజు గౌరీదేవిని పూజిస్తారు. శివుడిని భర్తగా పొందాలని గౌరీదేవి చేసిన తొలి వ్రతం ఇదేనని పురాణాలు చెబుతున్నాయి. స్త్రీలు సౌభాగ్యం కోసం చేసుకునే వ్రతం ఇది.



**కుజ దోషం తొలగిపోతుంది**

ఎందుకంటే ఈరోజు నైవేద్యంగా సమర్పించే అట్లు అంటే కుజుడికి మహా ప్రీతి. వీటిని నైవేద్యంగా సమర్పించడం వల్ల వైవాహిక జీవితంలో ఎటువంటి అడ్డంకులు రావని, దోషాలు తొలగిపోతాయని నమ్ముతారు. అట్లు వేసేందుకు ఉపయోగించే మినుములు, బియ్యం కూడా గ్రహాలకు సంబంధించినవే. మినుములు రాహువుకు చెందితే బియ్యం చంద్రుడికి సంబంధించినవిగా చెప్తారు. గర్భ దోషాలు, గర్భస్రావము వంటి సమస్యలతో బాధపడుతున్న వాళ్లు అట్లతద్ది రోజు అట్లు వాయనంగా ఇరుగుపొరుగుకి సమర్పించాలి. ఇలా చేస్తే గర్భధారణ సమస్యలు తొలగిపోతాయని నమ్ముతారు.

**పూజా విధానం**

అట్ల తద్ది రోజు ఇంట్లో తూర్పు దిక్కున మండపాన్ని ఏర్పాటు చేసుకొని గౌరీదేవిని ప్రతిష్టించుకుని పూజ చేయాలి. మొదటిగా వినాయక పూజ చేసిన అనంతరం గౌరీదేవిని పూజించాలి. ధూప, దీప, నైవేద్యాలు సమర్పించాలి. గౌరీదేవికి సంబంధించిన మంత్రాలు, శ్లోకాలు పఠించాలి. మరలా సాయంత్రం చంద్రోదయం అయిన తర్వాత పూజ చేసి 11 అట్లు నైవేద్యంగా పెట్టి ముత్తైదువులకు వాటిని వాయనంగా ఇవ్వాలి. 11 పండ్లు తింటూ, 11 మార్లు తాంబూలం వేసుకుని, 11 మార్లు ఊయల ఊగుతారు. అందుకే దీనిని ఉయ్యాల పండుగ అని కూడా పిలుస్తారు. ముందు రోజే మహిళలంతా తమ చేతులకు, పాదాలకు గోరింటాకు పెట్టుకొని సందడిగా ఉంటారు.

**విశ్వనాథపల్లిలో అట్ల తద్దె**

అట్లతద్ది పండుగను కారేపల్లి మండలం విశ్వనాథపల్లి లో ఘనంగా నిర్వహించారు. మూడు రోజులుగా మహిళలు ఒక దగ్గరకు చేరి పూజలు చేస్తూ ఆటపాటలతో సందడి చేశారు. తమ్మినీడు స్నేహిత, వెల్లంకి పద్మావతి, గంట వసంత పేరుతో తద్దె పండుగను జరుపుకున్నారు.



## ఉమ్మడి జిల్లా స్థాయి ఖోఖో పోటీలు

**- ప్రారంభించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి**



**కరీంనగర్, అక్టోబర్ 20(నినాదం న్యూస్ )**
ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్ 18 ఖోఖో ఛాంపియన్షిప్ క్రీడా పోటీలను అంబేద్కర్ స్టేడియంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ప్రారంభించారు. ఉమ్మడి జిల్లా ఖోఖో క్రీడా పోటీలలో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులను పరిచయం చేసుకొని నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, క్రీడలు మానసిక శారీరక ఉల్లాసానికి తోడ్పాటు నందిస్తాయని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని త్వరలో క్రీడా యూనివర్సిటీ కూడా ఏర్పాటు చేయబోతుందని అన్నారు.క్రీడా పోటీలలో పాల్గొంటున్న క్రీడాకారులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. కరీంనగర్ జిల్లా ఖ్యాతిని ఖోఖో విభాగంలో అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింపజేయాలని కోరారు.

## ఉచితంగా ఆయుర్వేద మందులు పంపిణీ



**ఆళ్లపల్లి అక్టోబర్ 20 నినాదం న్యూస్**
జ్వరం వచ్చిపోయిన తర్వాత తీవ్రమైన కీళ్ల కాళ్ల ఒళ్ళునొప్పులతో బాధపడుతున్న మర్కోడు పరిసర ప్రాంత గ్రామ ప్రజలకు ప్రముఖ వ్యాపారవేత్తలు శ్రీ వెంకటేశ్వర ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ సీడ్స్ జనరల్ మర్చంట్ ఆర్యవైశ్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి అనుమోల వెంకటేశ్వరరావు, శ్రీ బాలాజీ ట్రేడర్స్ వెలిశాల రామ్మూర్తి ఇద్దరి వ్యాపారవేత్తల సహకారంతో 500 మంది ప్రజలకు ఉచితంగా వారి స్వగృహం నందు ఆదివారం ఆయుర్వేద మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మర్కోడు గ్రామ ప్రజలు చాలామంది నొప్పులతో, మానసిక ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నారని, మేము నేరుగా చూసి వారి బాధలను మేము అర్థం చేసుకొని మానవత దృక్పథంతో ముందుకు వచ్చి ఓ సద్దుదేశంతో సాటి మనిషికి మంచి మనసుతో ఈ ఉచిత ఆయుర్వేద మందులను పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పాత్రికేయులు వెంకటేశ్వర్లు, శేఖర్, సతీష్, శ్రావణ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలలో మేదరి టోనీ



**కారేపల్లి అక్టోబర్ 20 నినాదం న్యూస్**
కారేపల్లి మండలంలో జరిగిన పలు శుభకార్యాలలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మేదరి వీర ప్రతాప్ టోనీ ఆదివారం పాల్గొని నూతన వధూవరులను చిన్నారులను ఆశీర్వదించారు. కారేపల్లి గ్రామానికి చెందిన ఉడతల వారి మనుమరాలు ఉడతల వినయ్ – సంధ్యల కూతురు వేదాన్సి అన్న ప్రసన్న వేడుకకు కారేపల్లికి చెందిన గంగరబోయిన చైతన్య వీరన్న దంపతుల కుమార్తె మోక్షిత కు ఊయలలో వేసే కార్యక్రమంలో హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. భరత్ నగర్ కాలనీకి చెందిన మద్దెల సాయి వివాహానికి కొత్తగూడెం జరగగా ఈ వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారితోపాటుాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేశం అభివృద్ధి కోసం బిజెపితో అందరూ భాగస్వాములు కావాలి

**- మాజీ ఎమ్మెల్సీ రాంచందర్రావు**



**అల్వాల్, అక్టోబర్ 20 (నినాదం న్యూస్)**
భారతదేశం అభివృద్ధి కోసం బిజెపితో అందరూ భాగ్య సాములు కావాలని మాజీ ఎమ్మెల్సీ ఎన్ రామచంద్రరావు అన్నారు. ఆదివారం వెంకటాపురం డివిజన్ లోని కానాజీ కూడా లో ఏ డబ్బు హెచ్ ఓ. కాలనీలో డివిజన్ ప్రెసిడెంట్ రవి కిరణ్, ఆధ్వర్యంలో జరిగిన బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కాలనీకి చెందిన ప్రముఖులు స్వరూప్, రామచంద్ర రావు, శ్రీనివాస రావు, సాంబశివరావు, రమణారెడ్డి, కేశవరావు, సుధీర్ కుమార్ ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శివ అభిషేక్, సుజాత, ఆర్ బస్సల్ , నిఖిల్, శ్రీధర్ రెడ్డి, శ్రీధర్, పాల్గొన్నారు.

## ఉచిత బోన్ డెన్సిటీ పరీక్ష లు

**అల్వాల్, అక్టోబర్ 20 (నినాదం న్యూస్)**
అల్వాల్ సర్కిల్ పరిధిలోని వెంకటాపురం ఎస్ డి క్లినిక్ లో డాక్టర్ సాయి దినేష్ తాటికొండ ఆధ్వర్యంలో ఉచిత బోన్ డెన్సిటీ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సామాజిక న్యాయ కార్యకర్త తాటికొండ పట్టాభి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆదివారం ఉదయం 10 నుండి 12 గంటల వరకు దాదాపు 100 మందికి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సౌజన్య, క్లినిక్ సిబ్బంది డి అనిత, తదితరులు పాల్గొన్నారు.

## 'భయపెడుతున్న ఏడాకుల చెట్టు'

**నినాదం కథనానికి స్పందన**






**వెల్గటూర్,అక్టోబర్19(నినాదం న్యూస్):**
'భయపెడుతున్న ఏడాకుల చెట్టు' శీర్షికన గత రెండు రోజుల క్రితం నినాదం దిన పత్రికలో ప్రచురితమైన కథనానికి అధికారుల నుండి స్పందన లభించింది. మండల కేంద్రం లోని కోటిలింగాల కమాన్ వద్ద ఏపుగా పెరిగిన ఏడాకుల పాల చెట్లు సమీప గృహ స్తులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. శీతాకాలంలో ఈ చెట్లు వెదజల్లే పుప్పడి రేణువులతో ఘాటైన వాసన వల్ల గత కొన్ని రోజులుగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. సుగంధ ద్రవ్యాల వాసనను పోలి ఉండే వీటి వాసన మనుషుల్లో తీవ్ర శ్వాస కోశ వ్యాధులకు ఆస్కారమవుతుంది. నీరు లేకుండా పరిమిత కాలంలోనే ఏపుగా పెరిగే ఈ చెట్లను గత హరితహారంలో విరివిగా నాటారు. వీటి దుష్పరిణామాల నేపథ్యంలో ప్రభుత్వం వీటిని నిషేధించింది. అప్పటికే మండలంలో విరివిగా నాటిన ఈ మొక్కలు నేడు వృక్షాలు అయ్యాయి. కోటిలింగాల కమాన్ సమీపంలో ఏపుగా పెరిగిన మొక్కలు వాటి పుష్పాల వల్ల వెలువడే ఘాటైన వాసన ప్రజలను గత కొన్ని రోజులుగా ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. విషపూరిత చెట్ల వలన సమీప ప్రాంత ప్రజలు,గృహస్తులు పడుతున్న ఇబ్బందులపై నినాదం దిన పత్రిక కథనం సంబంధిత అధికారుల్లో చలనం కలిగించింది. వార్తా కథనాలతో అప్రమత్తమైన అధికారులు వెల్గటూర్ గ్రామ ప్రత్యేక అధికారి తహసిల్దార్ శేఖర్, కార్యదర్శి హాఫీజ్ల ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది శనివారం విష పూరిత చెట్లను/ కొమ్మలను తొలగించారు.రానున్న రోజుల్లో వీటిని పూర్తిగా తొలగించి వీటి స్థానంలో వేప మొక్కలను నాటడానికి తగిన చర్యలు తీసుకుం టామని కార్యదర్శి హాఫీజ్ తెలిపారు. తమ సమస్య పరిష్కారానికి తోడ్పడిన నినాదం దినపత్రికకు, వెల్గటూర్ మండల రిపోర్టర్ కు సమీప ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.సిబ్బంది పంబాలసతీష్,బాకి రమేష్,పెద్దూరి నారాయణ, మూగల శేఖర్ ఉన్నారు.

## ప్రభుత్వ అనుమతులు లేని ఫ్యాక్టరీలపై చర్యలు తీసుకోవాలి

**రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు కూతడి శివరాజు**




**కరీంనగర్, అక్టోబర్ 20(నినాదం న్యూస్)**
ప్రభుత్వ అనుమతులు,లేకుండా ఫ్యాక్టరీలు ఏర్పాటు చేసి రాత్రి. పగలు వలస కార్మికులతో పనులు చేయిస్తున్న యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి అని, ప్రభుత్వానికి రాయాల్టి. జీఎస్టిని ఎగవేస్తున్న పరిశ్రమక ఫ్యాక్టరీ యాజమాన్యాలపై ప్రభుత్వం విచారణ జరిపి ఫ్యాక్టరీ యజమానుల ఆస్తులను జప్తు చేసుకొని కఠినంగా శిక్షించాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు కూతడి శివరాజు అన్నారు. ఆదివారం కరీంనగర్ పట్టణంలో రిపబ్లికన్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ అనుమతులు లేకుండా నడుపుతున్న పరిశ్రమ ఫ్యాక్టరీలపై విచారణ జరపాలి. జిల్లాలో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుస్తున్న పరిశ్రమ కేంద్రాలపై ప్రభుత్వ విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి.పరిశ్రమలు ఏర్పాటుకు ప్రభుత్వం నుండి అనుమతులు తీసుకోకుండా రాత్రి, పగలు వలస కార్మికులతో ఇతర కార్మికులతో పనిచేస్తున్న పరిశ్రమల యజమానులపై క్రిమినల్ కేసు పెట్టి వారి ఆస్తులను జప్తి చేయాలని జైలుకు పంపించాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు కాశిపాక అజేయ్.రాష్ట్ర ఉపాధ్యక్షుడు కారుకురి శ్రీనివాస్.పార్టీ మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మొగురం మీరియ. పార్టీ నాయకులు స్వాతి. జ్యోతి. సాగర్.శంకర్. రాజిరెడ్డి. మహేష్ గొడ్డదితరులు పాల్గొన్నారు.

## కట్ట మైసమ్మ తల్లి పూజలో

### కొలను హనుమంత రెడ్డి



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 20 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 డివిజన్ సుభాష్ నగర్ మాజీ కౌన్సిలర్ రంగారావు ఆదివారం నిర్వహించిన కట్ట మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజా కార్యక్రమంలో ముఖ్య అతిథులు గా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పాలకృష్ణ, బహదూర్ పల్లి మాజీ సర్పంచ్ మైసిగిరి శ్రీనివాస్, బి –బ్లాక్ ప్రెసిడెంట్ మైసిగారి శ్రీనివాస్ రెడ్డి, కుత్బుల్లాపూర్ మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వర రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అవిజే జేమ్స్, సిద్దనోళ్ల సంజీవరెడ్డి, 130 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోమన్న గారి శ్రీధర్ రెడ్డి, హరికిరణ్, భాస్కర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రాజు చారి, గఫ్ఫార్ ,అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుబంధు ఎగ వేతపై బి.ఆర్.ఎస్ ధర్నా

**ధర్మారం అక్టోబర్ 20 (నినాదం న్యూస్.)**
రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు ఎగవేత పైధర్మారం అంబేద్కర్ చివరస్తాలో బిఆర్ఎస్ నాయకులు ఆదివారం ధర్నా చేపట్టారు. టబిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పిలుపుమేరకు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశానుసారం పెద్ద ఎత్తున ధర్మారం మండల కేంద్రంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు రాచూరి శ్రీధర్ మాట్లాడుతూ అలవి కానీ ఆరు గ్యారంటీలతో ప్రజలను మభ్యపెట్టి రేవంత్ గద్దెనెక్కాడని అప్పటినుండి ప్రజలను మోసం చేస్తూ మోసపూరిత వాగ్దానం చేస్తూ ఒకటి కూడా నెరవేర్చకుండా కాలం గడుపుతున్నాడని అన్నారు. అధికారంలోకి వస్తే రైతుబంధు పది నుండి రూ.15వేల వరకు ఇస్తానని అలాగే అలాగే రెండు లక్షల రూపాయల తీసుకున్న రైతులందరికీ మాకు చేస్తానని కొంతమందికి మాత్రమే మాఫీచేసి చేతులు దులుపుకున్నారని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుపై ఏ పార్టీ ప్రేమ ఉందో అర్థమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఓటరు నమోదు సర్వీస్ కేంద్రాన్ని వినియోగించుకోవాలి

- సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పర్వతం సంధ్యారాణి యామ రమేష్



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 20 ( నినాదం న్యూస్) :** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఓటరు నమోదు సర్వీస్ కేంద్రాన్ని ఉపాధ్యాయులు వినియోగించుకోవాలని సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పర్వతం సంధ్యారాణి యామ రమేష్ తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలో సర్వీస్ కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఉపాధ్యాయులు,అధ్యాపకులు, నవంబర్ 6 లోపు తమ ఓటును నమోదు చేసు కోవాలని కోరారు.

# 29 జీవోను రద్దు చేయాలి

- కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల భర్తీపై బీజేపీ స్పందించాలి
- సీసీఎం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి బందు సాయిలు డిమాండ్



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 20 నినాదం న్యూస్ :** గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను 55 జీవో ప్రకారం నిర్వహించాలని కోరుతూ ఆందోళన చేస్తున్న అభ్యర్థులపై లాఠీచార్జీ చేయడాన్ని సీపీఐ(ఎం) జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నామని,ఆ పార్టీ సిపిఎం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు ఆదివారం జిల్లా కేంద్రం లోని సీపీఎం కార్యాలయం ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ సమావేశం లో ఆయన మాట్లాడారు ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న 29 జీవో ప్రకారం జనరల్ కోటాలో ఎంపికైన రిజర్వ్ అభ్యర్థిని జనరల్ కోటాలో పరిగణించకుండా రిజర్వ్ కోటాలో పరిగణించడం వల్ల ఇతర రిజర్వ్‌డ్ అభ్యర్థులు నష్టపోయే ప్రమాదముందని తెలిపారు. కావున 29 జీవోను రద్దు చేసి గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా యూపీఎస్సీ తరహాలోనే ప్రిలిమ్స్ హాల్ టికెట్ నెంబర్లను ఆన్సర్ బుక్లెట్లపై ముద్రించి అభ్యర్థులకు మెయిన్స్ పరీక్షలను నిర్వహించాలని కోరారు. ఈ సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తున్న అభ్యర్థులపై లాఠీచార్జీ చేయడం సరైంది కాదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అభ్యర్థులతో చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని సూచించారు. నిరుద్యోగుల పట్ల బీజేపీ నాయకులు మొసలి కన్నీరు కారుస్తూ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల కల్పనలో నిరుద్యోగుల సమస్యలను విస్మరించి బాధ్యత నుండి తప్పుకుంటుంది మొసలి కన్నీరు ఆపి ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల కల్పన ఎప్పుడు చేస్తారో తెలిపాలని డిమాండ్ చేశారు.

# అంతారంలో యువతి గల్లంతు

## కేసు నమోదు చేసిన పోలీసులు

**చేవెళ్ల అక్టోబర్ 20( నినాదంన్యూస్) :** చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల పరిధిలోని అంతారం గ్రామానికి చెందిన యువతి కనబడుట లేదు అని ఎద్దుల మహేష్ షాబాద్ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసినట్లు తెలిపారు. షాబాద్ యస్ఐ నవీన్ రెడ్డి వివరాల ప్రకారం... ఎద్దుల మహేష్ వాళ్ళ అక్క కూతురు అయిన బావుల్లా సౌమ్య డాటర్ ఆఫ్ రాజు వయసు 20 సంవత్సరాలు నిన్నటి రాత్రి అందరూ పడుకున్న తర్వాత మహేష్ రాత్రి మూడు గంటలకు లేచి చూడగా వాళ్ళ అక్క కూతురు సౌమ్య కనపడలేదని ఆమె కొరకు చుట్టుపక్కల వెతికి బంధువుల దగ్గర అడిగిన ఆచూకీ లభించలేదు ఇట్టి విషయంలో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# పీడీఎస్‌యూ విద్యార్థులు విప్లవ సమాజానికి పునాదులు

- నూతన మానవ పరిణామ క్రమం జరగాలంటే కాగే నెత్తుటితోనే సాధ్యం
- ప్రగతిశీల ప్రజాస్వామ్య భావజాలానికి పురుడు పోసింది కేఆర్ఆర్ డిగ్రీ కళాశాల
- ప్రొఫెసర్ ఖాసిం




**కోదాడ,అక్టోబర్ 20 (నినాదం న్యూస్):** సంక్షోభంలో ఉన్న సమాజంలో కదలిక తెచ్చే ప్రధాన భూమిక బుద్ధి జీవుల పైనే ఉంటుందని ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఖాసీం అన్నారు. ఆదివారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం అర్ధ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన కె ఆర్ఆర్ పి డి ఎస్ యు పూర్వ విద్యార్థుల సమ్మేళనం లో ఆయన ప్రధాన వక్తగా పాల్గొని మాట్లాడారు. ఆధునిక సమాజంలో విప్లవాలకు ఫ్రెంచ్ విప్లవం నాంది పలికిందన్నారు విద్యార్థులు ప్రపంచ చరిత్రలను అధ్యయనం చేయాలని పిలుపునిచ్చారు జర్మనీలో మధ్యతరగతిలో పుట్టిన మావో భూస్వామ్య పెట్టుబడిదారీ విధానాలపై పోరాడ రనీ స్థూలంగా వందేళ్ళ ప్రపంచ చరిత్రను సూక్ష్మంగా అధ్యయనం చేశారని చెప్పారు... కదిలేందుకు కాళ్లు లేకపోయినా సంక్షోభంలో ఉన్న సమాజానికి సంభాషణగా మారిన ప్రొఫెసర్ సాయిబాబా పోరాట స్ఫూర్తిని ఉన్నతమైనదని కొనియాడారు ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చే హామీలు నాణ్యమైన విద్య ఉద్యోగం అమలు చేయకుండా సమాజాన్ని సంక్షోభంలో పడేసినప్పుడు సాయిబాబా “నేను చావును నిరాకరిస్తున్నాను “అని రాసిన కవిత నినాదం నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ నేటి ప్రధాని మోడీలను భయభ్రాంతులకు గురి చేసిందన్నారు.. మధ్య భారత దేశంలో ఆదివాసి కాళ్ళ కింద ఉన్న ఖనిజ సంపదను భారత సమాజానికి దక్కకుండా పాశ్చాత్య దేశాలకు తరలిస్తున్న పాలకవరాలపై సాయిబాబా పోరాటం చిరస్మరణీయంగా ఉంటుందన్నారు... సాయిబాబా భౌతికంగా లేకపోయినా ఆయన భావజాలం సమాజంలో బతికే ఉందన్నారు.. రష్యాలో సంక్షోభ సమయంలో కారల్ మార్క్స్ సిద్ధాంతాలు పోరాట భావజాలం కార్మిక వర్గానికి స్వర్గాన్ని చూపించిందన్నారు... బానిసత్వం నిరంకుశత్వం ఆయుధాలుగా ప్రజలను పీడిస్తున్న జార్ చక్రవర్తులపై లేనిన్ స్టాలిన్ చేసిన పోరాటాన్ని వివరించారు. ఎంత గొప్ప సిద్ధాంతమైనా ఆచరణకు నిలబడ్డప్పుడే ఫలితాన్ని ఇస్తుందన్నారు హిట్లర్ ముసోనిలా నియంతృత్వాన్ని నాటి సామ్యవాదులు బుద్ధి జీవులుగా ఎదుర్కొన్నారన్నారు సామ్యవాదం అంటే సినిమా కాదు సామ్యవాదం అంటే నిజం సినిమా అన్నారు.. తెల్ల ధరలు పోయి నల్ల ధరలు వస్తే స్వతంత్రం వచ్చినట్టు కాదని భగత్ సింగ్ అన్న మాటలు గుర్తు చేశారు. నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడిన నాయకుల పోరాట స్ఫూర్తిని చెప్పారు. పాలకవర్గాలు మాదకద్రవ్యాలతో సెల్ ఫోన్లతో పాశ్చాత్య సంస్కృతితో యువతను బానిసలుగా మారుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. 1974లో చారిత్రాత్మక అవసరంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆవిర్భవించింది అన్నారు కమ్యూనిస్టులు ఆంధ్ర జన సంఘం లేకపోతే ఆంధ్ర మహాసభ లేదన్నారు వారి ఉద్యమాల్ని పల్లెటూర్లలో ప్రజలను చైతన్య పరిచయాన్ని చెప్పారు పిడిఎస్యులో ఉస్మానియా యూనివర్సిటీలో ఫిజిక్స్ లో గోల్డ్ మెడల్ సాధించి విద్యార్థి విప్లవాలకు అరుణ తారగా నిలిచిన కామ్రేడ్ జార్జి రెడ్డి ఆశయాలను సాధించాలన్నారు .శ్రీ శ్రీ చరబండ రాజు విప్లవ గేయాలను స్మరించారు నూతన మానవ పరిణామ క్రమం జరగాలంటే కాగే నెత్తుటితోనే సాధ్యమవుతుందన్నారు... కె ఆర్ ఆర్ డిగ్రీ కళాశాల ప్రగతిశీల ప్రజాస్వామ్య భావజాలానికి పురుడు పోసిందన్నారు. నాటి పూర్వ విద్యార్థులు రాయపూడి చిన్ని, గౌరీ శంకర్ తో పాటు వారికి ప్రోత్సహించిన కరెంటు రామిరెడ్డి నిబద్ధత అభినందనీయ మన్నారు వారి స్ఫూర్తి.. నేటి తరం ప్రగతిశీల విద్యార్థి సంఘం ముందుకు తీసుకెళ్లాలి అన్నారు మరో వక్తకె ఆర్ ఆర్ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థి సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరు గౌరీ శంకర్ మాట్లాడుతూ నాటిపిడిఎస్ విద్యార్థి సంఘం గోడల మీద రాతలే జ్ఞాన నాదులుగా పనిచేశాయి అన్నారు నాడు కే ఆర్ ఆర్ డిగ్రీ కళాశాలలో గతించిన కాలం నడిపించే కాలానికి బాట వేసిందన్నారు ప్రగతిశీల భావజాలంతో కె ఆర్ ఆర్ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థులుగా గ్రామాల్లో వెళ్లి ప్రజలను చైతన్యపరిచామన్నారు.. కళాశాలలో చదివిన పిడిఎస్యు విద్యార్థులే తెలంగాణ రాష్ట్రం సాధనలో ప్రధాన భూమిక పోషించారన్నారు. హైదరాబాదులో 24న జరిగే పి డి ఎస్ యు అర్ధ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలన్నారు ఈ సందర్భంగా అమరులైన పూర్వ విద్యార్థులకు నివాళులర్పించారు. కె ఆర్ ఆర్ డిగ్రీ కళాశాల పీడియస్ యు విద్యార్థి సంఘం మాజీ అధ్యక్షులు పూర్వ విద్యార్థి రాయపూడి చిన్ని అధ్యక్షతన జరిగిన వల్లూరి రామిరెడ్డి కే బాబురావు, కాకి భాస్కర్ ధర్మార్జున్ పందిరి నాగిరెడ్డి గంధం బంగారు ఒక వంతుల నాగార్జున ముతవరపు పాండు రంగారావు పార సీతయ్య రాజేష్ పెదనాటి వెంకటేశ్వరరావు డియర్ స్వామి ఉప్పుల యుగంధర్ రెడ్డి ముప్పాని కృష్ణారెడ్డి రామ నరసయ్య హరికిషన్ రాఘవరెడ్డి పిడిఎస్యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సింహాద్రి చంద్రరావు పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# భగ్గుమన్న గ్రూపు తగాదాలు.. కాల్పుల్లో ఒకరి మృతి

**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో ఆదివారం సాయిత్రం కాల్పుల ఘటన కలకలం సృష్టించింది. జహంగీర్‌పురిలో రెండు గ్రూపుల మధ్య చెలరేగిన కాల్పుల్లో ఒకరు మృతి చెందగా, ఇరువురు గాయపడ్డారు. ఇరు గ్రూపుల మధ్య మాటామాటా పెరిగి కాల్పులకు దారితీసినట్టు చెబుతున్నారు. కాల్పుల్లో మరణించిన వ్యక్తిని దీపక్ (35)గా గుర్తించారు. పోలీసుల కథనం ప్రకారం, 900 వాలీ గలిలోని పార్క్ సమీపంలో దీపక్ తన సోదరుడు, కొందరు మిత్రులతో కలిసి ఉండగా, నరేంద్ర, సూరజ్ అనే ఇద్దరు తమ గ్రూపుతో అక్కడికి చేరుకున్నారు. రెండు గ్రూపుల మధ్య మాటామాటా పెరిగి క్షణాల్లో హింసాత్మకంగా మారింది. పది రౌండ్లు వరకూ కాల్పులు జరిగాయి. దీపక్ మెడకు, కాలికి, వెనుకవైపు బుల్లెట్లు తగలడంతో హుటాహుటిన సమీపంలోని బీజేఆర్ఎం ఆసుపత్రికి తరలించాడు. అయితే అప్పటికే అతను మరణించినట్టు వైద్యులు ధ్రువీకరించారు. ఈ కాల్పుల ఘటనలో నరేంద్ర, సూరజ్ కూడా గాయపడటంతో ప్రస్తుతం వారు చికిత్స పొందుతున్నారు. ఇరు గ్రూపుల మధ్య చిరకాల తగాదా వల్లే ఈ ఘటన చోటుచేసుకున్నట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. నరేంద్ర, సూరజ్‌లను అరెస్టు చేసి, షూటింగ్




ఘటనతో ప్రమేయమున్న తక్కిన వారి కోసం గాలిస్తున్నారు. కాగా, జహంగీర్‌పురిలో గ్యాంగ్‌ల మధ్య హింసాత్మక ఘటనలు పెరుతుండటంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.